


రోలర్ స్కేటింగ్‌లో హనీఫా ప్రతిభ

ప్రజాశక్తి - చాగల్లు

రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఇటీవల కాకినాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో చాగల్లు పంచాయతీ కార్యదర్శి మహ్మద్ మహబూబ్ అలీ కుమార్తె హనీఫా మెహ్నాజ్ ప్రతిభ కనబర్చి నాలుగు బంగారు పతకాలు సాధించింది. మైసూర్‌లో ఈ నెల 5 నుంచి జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. హనీఫా ప్రస్తుతం రాజమహేంద్రవరం గౌతమి స్కూల్లో 10వ తరగతి చదువుతుంది. అలాగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో మూడు బంగారు పతకాలు సాధించి. రాష్ట్రం తరుపున అండర్-17 విభాగంలో జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనుంది. ఈ పోటీలు ఢిల్లీలో ఈ నెల 25 నుంచి 30 వరకు జరుగనున్నాయి. ఈ సందర్భంగా హనీఫాకు పలువురు అభినందనలు తెలిపారు.

ప్రచారానికి తెర

- 5న టీచర్స్ ఎంఎల్‌సి పోలింగ్
- వ్యూహ ప్రతివ్యూహాల్లో అభ్యర్థులు
- బరిలో పిడిఎఫ్ అభ్యర్థిగా గోపిమూర్తి

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉప ఎన్నిక ప్రచారానికి మంగళవారం సాయంత్రం 5 గంటలతో తెర పడింది. ప్రచారం ముగియడంతో వ్యూహ ప్రతివ్యూహాల్లో అభ్యర్థులు ఉన్నారు. ఈనెల 5న పోలింగ్ జరుగనుంది. ఆ రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహణకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. గతంలో పిడిఎఫ్ ఎంఎల్‌సిగా ఉన్న షేక్ సాబ్జీ అకాల మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. మొత్తం ఆరుగురు అభ్యర్థులు ఈ ఎన్నికల బరిలో నిలిచారు. సాబ్జీ స్థానంలో పిడిఎఫ్ అభ్యర్థిగా బొర్రా గోపిమూర్తి పోటీలో ఉన్నారు. మరో ఐదుగురు స్వతంత్రంగా పోటీ చేస్తున్నారు. వీరిలో రామచంద్రాపురం మండలం ద్రాక్షారామం గ్రామానికి చెందిన గంధం నారాయణరావుకు వైసిపి నేతలు కొందరు పరోక్షంగా మద్దతుగా ఉన్నారు. కూటమి సర్కారు ఎవరికీ మద్దతు ఇవ్వడం లేదు.

ప్రత్యేక క్యాజువల్ లీవు

తూర్పు, పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గానికి జరునున్న ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఓటర్లుగా ఉన్నవారికి పోలింగ్ రోజున స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేస్తూ ఎన్నికల అధికారి, కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి ఆదేశాలు జారీ చేశారు.

పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల వివరాలు

జిల్లా పేరు	పోలింగ్ బూత్‌లు	ఓటర్లు
కాకినాడ	22	3,418
తూర్పు గోదావరి	20	2,990
కోనసీమ	22	3,296
ఎఎస్ఆర్	12	637
పశ్చిమ గోదావరి	20	3,729
ఏలూరు	20	2,667
మొత్తం	116	16,737



తాళ్లపూడిలో గోపిమూర్తి తరుపున ప్రచారం చేస్తున్న నాయకులు



ప్రచారం ముగియడంతో ఉండ్రాజవరంలో మద్యం షాపును మూసేస్తున్న నిర్వాహకులు

ప్రయివేట్ సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా సంబంధిత యాజమాన్యాలు తగు వెసులుబాటు కల్పించాలని ఆదేశించారు. విధులకు ఒక గంట ఆలస్యంగా హాజరైయ్యేందుకు లేదా షిఫ్ట్‌ల అడ్జస్ట్ మెంటు లేదా కొద్ది సమయం విధుల నుంచి వెళ్లి వచ్చేందుకు అనుమతించాలని స్పష్టంగా పేర్కొన్నారు. పోలింగ్ జరిగే కార్యాలయాలు, విద్యాసంస్థలకు 4, 5 తేదీల్లో, కౌటింగ్ ప్రక్రియ నిర్వహించే భవనాల్లోని ఈ నెల 9న సెలవు దినాలు ప్రకటిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

చివరి రోజు జోరుగా ప్రచారం

చివరి రోజు కావడంతో అభ్యర్థులు జోరుగా ప్రచారాన్ని నిర్వహించారు. పిడిఎఫ్ అభ్యర్థిగా ఉన్న గోపిమూర్తి సుడిగాలి ప్రచారం చేశారు. ఆయన మద్దతు దారులు ఉపాధ్యాయులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. మొదటి నుంచి ఉద్యమాల్లో ఉన్నానని, తనను గెలిపించడమే మాజీ ఎంఎల్‌ఎ షేక్ సాబ్జీకి ఇచ్చే నిజమైన నివాళి అంటూ గోపిమూర్తి ప్రచారం సాగించారు. తనను గెలిపిస్తే ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలపై పోరాడతానని తెలిపారు. తాళ్లపూడిలో యుటిఎఫ్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈనెల 5న జరిగే టీచర్స్ ఎంఎల్‌సి ఎన్నికల్లో ప్రతి ఓటరు మొదటి ప్రాధాన్యత ఓటును బొర్రా గోపిమూర్తికి వేసి గెలిపించాలని యుటిఎఫ్ నాయకులు ప్రచారం నిర్వహించారు. సాబ్జీ ఆశయాలు నెరవేరాలంటే బొర్రాను గెలిపించాలని కోరారు. మండలంలో గల 61 మంది ఓటర్లను ఇంటింటికీ వెళ్లి కలిసి ఓట్లు అభ్యర్థించారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు: కలెక్టర్

డిసెంబర్ 5న జరిగే ఉమ్మడి తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నిక ప్రక్రియ స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంఎల్‌సి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ షాన్‌మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల ఏర్పాట్లుపై డిఆర్ఒ జి.వెంకటరావు, ఆర్‌డిఒలతో కలిసి అన్ని మండలాల తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ పోలింగ్ రోజున అనుసరించాల్సిన విధానం, వెబ్ కాస్టింగ్, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్‌కి తరలించడం, రిసెప్షన్ సెంటర్లు సెక్టార్, రూట్ అధికారాలు, పోలీస్ బందోబస్తు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు వంటి ఏర్పాట్లపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. డిసెంబర్ 5వ తేదీ పోలింగ్ ప్రారంభం నుంచి చివరి వరకు ఎటువంటి తప్పులకు తావులేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నిక జరిగేందుకు కృషి చేయాలన్నారు. మొత్తం ఐదుగురు పోటీలో ఉన్నారని, కాకినాడ జిల్లాలో 22 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పోలింగ్ సిబ్బందికి కాకినాడ మెక్లెరెన్ పాఠశాల వద్ద, పెద్దాపురం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో 4వ తేదీ ఉదయం 9:00 గంటల నుంచి పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ మొదలవుతుందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లోని వెబ్ కాస్టింగ్ విధానంలో పోలింగ్ నిర్వహిస్తామన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను జెఎన్‌టియుకెలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు సురక్షితంగా తరలించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ ఎన్నికల విభాగం ఉప తహశీల్దార్ ఎం.జగన్నాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఎగుమతిదారులు

పోర్టులో చట్టవ్యతిరేక కార్యక్రమాలు తగవు

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ పోర్టులో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక కస్టమ్స్ కార్యాలయంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేని పిడిఎఫ్ బియ్యాన్ని రవాణా చేయకుండా ఎగుమతి, దిగుమతి దారులు, ఛాంబర్ ప్రతినిధులు, ఏజెంట్లు వ్యాపారులు, సహకరించాలని అన్నారు. 24 గంటలు పనిచేసేలా ఒక చెక్ పోస్టును ఏర్పాటు చేశామని అక్కడ వివిధ వాహనాల ద్వారా సరఫరా అయ్యే సరుకులు పౌరసరఫరాల శాఖ నుంచి నిరభ్యంతర పత్రం, బిల్లులు తీసుకున్న తర్వాతే ఎగుమతికి అనుమతించేలా చర్యలు చేపడతామన్నారు. దీనికి వ్యాపారులు సహకరించాలని ఆయన కోరారు. జిల్లా రైస్ ఎగుమతి దారుల సంఘం అధ్యక్షుడు బివి.కృష్ణారావు, స్టీవ్ డోర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదం మహేష్ మాట్లాడుతూ కొంత కాలం పాటు ప్రభుత్వం నిబంధనలను అనుసరించి తాము తెల్ల బియ్యం ఎగుమతికి దూరంగా ఉంటామన్నారు. ఈ సమావేశంలో కస్టమ్స్ అసిస్టెంట్ కమిషనర్ జి.రామకృష్ణరాజు యాదవ్, అసిస్టెంట్ కమిషనర్ ఎం రవికుమార్, ఎసిసి జిఎస్ఆర్ నాయుడు, కాకినాడ ప్రివెంటివ్ ఏసిసి బి మహేష్ బాబు, ఎంకరేజ్ పోర్ట్ ఆఫీసర్ ధర్మశాస్త్ర, మెరైన్ సీఐ టి రామ్మోహన్ రెడ్డి, ఏపీఎస్పీఎఫ్ సిఐ జి శ్రీధర్, కోకనాడ ఛాంబర్ చైర్మన్ వివి రాఘవులు, కాకినాడ జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ రామకష్ణ, స్టీవ్డోర్స్, కస్టమ్స్ ఏజెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పర్యావరణ పరి రక్షణ అందరి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్ర మండలి సభ్యురాలు సురేఖ అన్నారు. ఎస్‌కెవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'కాలుష్యం- నివారణ- అనుసరించాల్సిన పద్ధతులు' అనే అంశంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి కాలుష్యం పట్ల, పంచ భూతాలపట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. వాటిని కలుషితం కాకుండా చూడాలన్నారు. భోపాల్ దుర్ఘటన నుంచి మానవజాతి నేర్చుకోవాల్సిన పాఠాలు చాలా ఉన్నాయన్నారు. ప్రతి డిసెంబర్ 2న 'జాతీయ నో పొల్యూషన్ డే' జరుపుతున్నామన్నారు. పెరుగుతున్న కాలుష్యం వల్ల ప్రకృతి విపత్తులకు లోనవుతున్నామన్నారు. వాతావరణంలో విపరీతమైన మార్పులకు కాలుష్యమే కారణమన్నారు. ఇప్పుడు మేల్కోకుంటే భవిష్యత్‌లో చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ప్రతి వ్యక్తి పర్యావరణ పరిరక్షణకు తన వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్‌కుమార్, ఎస్‌కెవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎంవిఎం.సుబ్రహ్మణ్యం, స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శి పరస జగన్నాథరావు, సిఆర్‌ఎంటి జయంతి శాస్త్రి, ఉపాధ్యాయులు అప్పారావు పాల్గొన్నారు.

బ్యాంకర్లు సహకరించాలి

ప్రజాశక్తి - చాగల్లు

రైతులు, కౌలు రైతులకు సహకరించాలని బ్యాంకర్లను లీడ్ బ్యాంకు మేనేజర్ డివి ప్రసాద్ కోరారు. మంగళవారం ఆయా బ్యాంక్ మేనేజర్లతో రైతు సంఘం కౌలు రైతు సంఘం నాయకులతో ఆయన సమావేశమయ్యారు. రైతులు, కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా ఆర్థికంగా సహకరిస్తే వ్యవసాయం సక్రమంగా జరగుతుందన్నారు. సకాలంలో రుణాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా రైతు సంఘం కన్వీనర్ గారపాటి వెంకటసుబ్బారావు, కౌలురైతు సంఘం నాయకులు కంకటాల బుద్ధుడు, రామనాథం, మురళి తదితరులు పాల్గొన్నారు

అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీలు

ప్రజాశక్తి - దేవరపల్లి

గౌరీపట్నం గ్రామంలో 123వ నెంబరు అంగన్‌వాడీ కేంద్రంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి కె.నాగలక్ష్మి మంగళవారం తనిఖీలు నిర్వహించారు. పలు రికార్డులను పరిశీలించారు. చిన్నారులకు అందించే పౌష్టిక ఆహారం పరిశీలించారు. పోషణ వాటికలో పండించే మొక్కలను పరిశీలించారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి షేక్ నజీర్, సూపర్‌వైజర్ శశికళ, మహిళ పోలీస్ అధికారి కృష్ణ వేణి ఉన్నారు.

విద్యుత్ బిల్లులు చెల్లించాలి

ప్రజాశక్తి - చాగల్లు

విద్యుత్ వినియోగదారులు నవంబర్‌నకు సంబంధించి విద్యుత్ బిల్లులు చెల్లించని వారు వెంటనే చెల్లించి విద్యుత్ శాఖకు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారి ఎస్.త్రిమూర్తులు కోరారు. గడువు తేదీ దాటితే ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా సర్వీసును కట్ చేస్తామని హెచ్చరించారు.

విద్యార్థిని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కడియం

ఇటీవల కడియం మండలం వేమగిరి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గ్రామానికి చెందిన విద్యార్థిని పితాని రూపా దేవి కుటుంబానికి ఆదిత్య కళాశాల యాజమాన్యం ఆర్థిక సాయం అందించింది. మతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలంటూ గ్రామ పెద్దలు చెల్లుబోయిన శ్రీనివాస్, పితాని శివరామకృష్ణ కళాశాల యాజమాన్యంతో పలు దఫాలుగా చర్చలు జరిపారు. ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ ఎన్.శేషారెడ్డి, విసి ఎన్.సతీష్‌రెడ్డి, ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌ఛార్జి వెంకటరెడ్డిలకు మృతురాలు రూపాదేవి కుటుంబ పరిస్థితులను వివరించారు. మానవతా దృక్పథంతో బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కళాశాల యాజమాన్యం మతురాలు రూపాదేవి కుటుంబానికి రూ.4లక్షల ఆర్థిక సాయం అందించింది. ఈ మొత్తాన్ని రూపాదేవి తల్లి నూకరత్నం, సోదరుడు అరవింద్ కుమార్‌లకు మంగళవారం చెల్లుబోయిన శ్రీనివాస్ చేతులు మీదుగా అందజేశారు. అలాగే బీమా మొత్తాన్ని కూడా త్వరితగతిన వచ్చేలా కృషి చేస్తామని యాజమాన్యం హామీ ఇచ్చినట్లు పెద్దలు తెలిపారు.



'ఆదిత్య' సమకూర్చిన ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న శ్రీనివాస్

తహశీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ తనిఖీలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరంరూరల్

రాజమహేంద్రవరం రూరల్ తహశీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం కలెక్టర్ పి.ప్రశాంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ, డేటా ఎంట్రీ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఇటీవల గ్రామ రెవెన్యూ సదస్సుల సందర్భంగా వచ్చిన అర్జీల పరిష్కార స్థాయిని అడిగి తెలుసుకున్నారు. ఆర్ఒఆర్ నిమిత్తం వచ్చిన అర్జీలను నూరుశాతం డేటా ఎంట్రీ చేసినట్లు తహశీల్దార్ వివరించారు. రీ ఓపెన్ పిజిఆర్ఎస్ అర్జీలపై కలెక్టర్ ఆరా తీశారు. గ్రామ రెవెన్యూ అధికారి గ్రామ స్థాయికి చెందిన డేటా ఎంట్రీ నమోదు వ్యక్తిగతంగా పర్యవేక్షణా చేయడం తప్పని సరి అన్నారు. నీటి తీరువ విధింపు మండల పరిధిలో డెల్టా గ్రామాలు, మెట్ట గ్రామాల వివరాలు, డేటా ఎంట్రీ ప్రక్రియ తదితర అంశాల ప్రగతి వివరాలను, డేటా ఎంట్రీ వివరాల నమోదుకు పట్టే సమయం తదితర వివరాలు తెలుసుకున్నారు. ఆమె వెంట డిటిలు, సర్వేయర్లు ఉన్నారు.

మహాసభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - గోపాలపురం

ఈనెల 14న రాజమహేంద్రవరంలో జరిగే ఉద్యోగుల మహాసభను జయప్రదం చేయాలని ఎపి జిఇఎ నాయకులు శాంతిప్రియ, కెఎన్.రాజు పిలుపునిచ్చారు. మంగళవారం గోపాలపురం తహశీల్దార్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ అజయ్‌బాబును కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14న రాజమండ్రి జెకె గార్డెన్స్‌లో ఈ సభ జరుగుతుందన్నారు. కెఆర్ సూర్యనారాయణ నాయకత్వంలో ఈ మహాసభ జరుగుతున్నట్లు తెలిపారు.

శాంతి భద్రతలపై అవగాహన

ప్రజాశక్తి -దేవరపల్లి

సైబర్ మోసాలు, చోరీలు, శాంతి భద్రతలపై లక్ష్మీపురం గ్రామంలో దేవరపల్లి సిఐ నాయక్, ఎస్ఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ సైబర్ నేరాపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాలు ఎలా జరుగుతాయో ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో నాటుసారా, బెల్ట్ షాపులు అమ్మకాలు జరిగితే కఠిన చర్యలు తప్పవన్నారు. జూదాలు నిర్వహించరాదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పలు సమస్యలపై చర్చించారు.

ఎంఎల్‌ఎ బత్తులను కలిసిన ఎంఎల్‌సి అభ్యర్థి రాజశేఖర్

ప్రజాశక్తి-కోరుకొండ

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ రాజానగరం ఎంఎల్‌ఎ బత్తుల బలరామకృష్ణను మంగళవారం కలిశారు. జరగబోయే ఎన్నికల్లో పూర్తి మద్దతును కోరారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ బత్తుల బలరామకష్ణను శాలువా, పూలదండతో సత్కరించారు.

వికలాంగులకు బస్‌పాస్‌ల అందజేత

ప్రజాశక్తి - నల్లజర్ల.

ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం కవులూరు, నబిపేట గ్రామ పంచాయతీల వద్ద ఎపిఎస్‌ఆర్‌టిసి తాడేపల్లిగూడెం డిపో ఆధ్వర్యంలో బస్ పాస్‌ల శిబిరాన్ని నిర్వహించారు. 30 మంది వికలాంగులకు బస్‌పాస్‌లను అందించారు. ఈ ఖర్చును స్థానిక టిడిపి నాయకులు అమర్ సమకూర్చారు. స్థానిక సర్పంచ్ మద్దిపాటి శ్రీనివాస్, జనసేన నాయకులు వెంకటసత్యనారాయణ, వికలాంగుల సంఘం నాయకుల కెసిహెచ్.పుల్లయ్య, డిజిటల్ కార్యదర్శి బి.దుర్గాప్రసాద్, తాడేపల్లిగూడెం డిపో సూపర్‌వైజర్ డివి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫసల్ బీమాతో భరోసా

ప్రజాశక్తి - గోపాలపురం

ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడల కారణంగా పంటకు నష్టం వాటిల్లితే ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం దోహదపడుతుందని మండల వ్యవసాయ అధికారి బి.రాజారావు తెలిపారు. మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం సగ్గొండ, గంగోలులో సర్పంచ్ దాకే గంగారాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడారు. రబీ సీజన్లో వరి, మొక్కజొన్న పంటలు సాగు చేసే రైతులు పంటల బీమా కింద ప్రీమియంను వెంటనే చెల్లించాలన్నారు. వరికి డిసెంబర్ నెలాఖరు నాటికి, మొక్కజొన్నకు 15వ తేదీలోగా ప్రీమియం చెల్లించాలన్నారు. దీనిని వినియోగించుకోవాలన్నారు. విత్తనాలు వేసేటప్పుడు కంపెనీ ప్రతినిధుల నుంచి తప్పనిసరిగా అగ్రిమెంట్లు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత ప్రతినిధులు ఇచ్చే పురుగుమందులు, విత్తనాలు, ఎరువులకు సంబంధించిన రసీదులను కూడా రైతులు పేరున తీసుకోవాలన్నారు. మండలంలో 60 శాతం వరి కోతలు పూర్తి అయ్యాయని, మిగిలిన రైతులు కూడా త్వరగా కోతలు పూర్తి చేయాలన్నారు. ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాలకు విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది ఎ.రాజు ఎన్.ఐశ్వర్య, రైతులు పాల్గొన్నారు.

5లోగా ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించాలి


ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

2025 సంవత్సరం మార్చి నెలలో జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు డిసెంబర్ 5లోగా అపరాధ రుసుం లేకుండా ఫీజును చెల్లించొచ్చని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ రీజినల్ ఇన్‌స్పెక్షన్ ఆఫీసర్ ఎన్ఎస్‌విఎల్.నరసింహం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్, ఒకేషనల్ కోర్సులు చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్ని మేనేజ్‌మెంట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గ్రహించాలన్నారు.

పరమేష్‌ను కఠినంగా శిక్షించాలి

నిడదవోలు : మహిళా కానిస్టేబుల్ నాగమణిపై కుల దురహంకార హత్యకు పాల్పడిన సోదరుడు పరమేష్‌ను కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి జువ్వల రాంబాబు డిమాండ్ చేశారు. కుల దురహంకార హత్యను ఖండిస్తూ నిడదవోలు చర్చ్ పేట వద్ద కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోలు గ్రామానికి చెందిన కొంగరి నాగమణి కానిస్టేబుల్ ఉద్యోగం చేస్తుందన్నారు. నవంబర్ 10న యాదగిరిగుట్టలో శ్రీకాంత్ అనే దళిత యువకుడిని కులాంతర వివాహం చేసుకుందన్నారు. ఇది సహించని ఆమె సోదరుడు దారుణంగా నరికి చంపాడన్నారు. ఈ దారుణానికి పాల్పడ్డ పరమేష్‌ను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ, శేఖర్, రమేష్‌బాబు, దుర్గాప్రసాద్, పెద్ది రాజు, రాంబాబు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



రూ.6లక్షల కోట్ల సంపద ఆవిరి
నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

ఘనంగా వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి- యంత్రాంగం

వికలాంగుల దినోత్సవాన్ని జిల్లాలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. అన్ని భవిత కేంద్రాల్లో ఈ దినోత్సవాన్ని నిర్వహించారు. వికలాంగ బాలలకు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. **రాజమహేంద్రవరం** తాడితోట ఎస్‌విఆర్ ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో డిఇఒ కె.వాసుదేవరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ భవిత సెంటర్‌లో సిబ్బంది చేస్తున్న సేవలను కొనియాడారు. వికలాంగ విద్యార్థులతో కేకు కట్ చేయించారు. వికలాంగుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్ కుమార్ మాట్లాడుతూ ఈ సెంటర్‌లో 39 మంది రెగ్యులర్ విద్యార్థులున్నారన్నారు. హెచ్‌ఎం డేవిడ్ లివింగ్ స్టన్ వీరిపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. ఎంతో ఓర్పు గా సేవ చేస్తున్న ఆయా లీలను, ఐఇఆర్‌టిలు చిట్టి, వి.మేరీరాణిలను సన్మానించారు. ఈ సందర్భంగా వాసవి టెక్స్టైల్స్ అధినేత రవి రూ.18 వేలు, మేఘన గోల్డ్ మెడల్స్ ప్రతినిధి డాక్టర్ గౌతమ్ రూ.6వేలు విలువ చేసి బహుమతులు అందించారు. అలాగే నెహ్రూ నగర్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కెవివి.సత్యనారాయణ, ఎన్ఎస్‌బి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం డివి.రాధ, లూథరన్ ఎయిడెడ్ హై స్కూల్ హెచ్‌ఎం మేరీ పెరల్స్, ఎన్‌విఆర్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం డేవిడ్ లివింగ్‌స్టన్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ రమా రజిని, స్కూల్ కాంప్లెక్స్ సెక్రటరీ పరస జగన్నాథరావు, సిఆర్‌పి జయంతి శాస్త్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **చాగల్లు** భవిత కేంద్రంలో వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఇఒలు యు.గురునాథం, సిహెచ్.శుభాకర్ అధ్యక్షత వహించారు. పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. విద్యార్థులకు మానవతా సంస్థ విందు ఏర్పాటు చేసింది. ఎంఇఒలు మాట్లాడుతూ వికలాంగ విద్యార్థులు భవిత సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రామలక్ష్మి, టీచర్ ఎం.శిరీష, మానవతా సంస్థ అధ్యక్షులు ప్రసాద్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు. **గోపాలపురం :** వికలాంగులు అన్ని రంగాల్లోనూ రాణించాలని దీని కోసం ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుందని ఎంఇఒలు జి.శ్రీనివాసరావు, ఎ.మహేశ్వరావు అన్నారు. గోపాలపురం భవిత సెంటర్‌లో హెచ్‌ఎం టివి.సత్యనారాయణ అధ్యక్షతన వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. దీనికి ఎంఇఒలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ వికలాంగులు ఆత్మస్థయిర్యంతో ముందుకు సాగాలన్నారు. దాత మద్దిపాటి గంగరాజు ఆర్థిక సాయంతో వాటర్ బాటిళ్లను అందిచారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు పలు సాంస్కృతిక ప్రదర్శనలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ తిగిరిపల్లి రాజేష్, దొడ్డిగర్ల రమణ, కౌలూరి సునీత, కె.వీరభద్రం, ఉపాధ్యాయులు, సిఆర్‌పి పాల్గొన్నారు. **పెరవలి** మండలం కానూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెం-3 భవిత కేంద్రంలో వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఇఒలు బిబిఎస్.స్వరూప్, షేక్ సూర్జాన్ హాజరయ్యారు. గ్రామానికి చెందిన సామాజికవేత్త టి.రాము సహకారంతో మిమిక్రీ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. దాతలు మాజీ సర్పంచ్ అంబటి లక్ష్మీ బ్రహ్మయ్య, బిఎస్‌పి నియోజకవర్గ కన్వీనర్ వెన్నపు సుధాకర్ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు, దుప్పట్లు పంపిణీ చేవారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్‌కె.మస్తాన్, పి.వెంకటరాయుడు, పి.నాగమణి, కె.శాంతి, సత్య, వరలక్ష్మి, నీలిమ, ఉమా, గాయత్రి, సుమలత పాల్గొన్నారు. మండల సమాఖ్య కేంద్రంలో మంగళవారం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ బండారు రామకృష్ణ అధ్యక్షతన వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా యూనియన్ బ్యాంక్ మేనేజర్ కింజవరపు వెంకట రంగనాథం హాజరై మాట్లాడారు. ఇన్‌ఛార్జి ఎంపిడిఒ వెంకటరమణ, డ్వాక్రా సిబ్బంది పాల్గొన్నారు. **రాజమహేంద్రవరం రూరల్** ధవళేశ్వరం భవిత కేంద్రం, పలుకు దివ్యాంగుల స్కూల్లో వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రకాష్‌బాబు మాట్లాడారు. 'విభిన్న ప్రతిభావంతుల హక్కుల చట్టం, 2016', నల్సా వారి 'విభిన్న ప్రతిభ వంతులైన పిల్లలకు న్యాయ సేవల పథకం వంటి వాటిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ బికె.చందుకుమార్, సమన్వయ కర్త ఎన్.కనకబాబు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.



గోపాలపురం భవిత కేంద్రంలో...



వికలాంగుల దినోత్సవంలో డిఇఒ వాసుదేవరావు, డిఐ దిలీప్‌కుమార్

నేరాలు ఘోరాలు

చోరీ కేసులో ఇద్దరి అరెస్ట్ నగదు, నగలు స్వాధీనం..

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్ల చోరీ కేసులో మంగళవారం పోలీసులు ఇద్దరిని అరెస్టు చేసి, నగదు, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. సిఐ సిహెచ్.విద్యా సాగర్ తెలిపిన వివరాలు ప్రకారం .. చొప్పెల్లకు చెందిన విశ్వనాథుల వీరభద్రరావు ఇంట్లో నవంబర్ 26న రూ.3 లక్షల నగదు, 48 గ్రాముల బంగారు ఆభరణాలు (నెక్లెస్) గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించుకుని పోయారన్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆలమూరు ఎస్‌ఐ ఎం.అశోక్ కేసు నమోదు చేశారు. ఈ కేసుపై ప్రత్యేక పోలీస్ బందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు ముమ్మరం చేశామన్నారు. ఈ కేసులో వీరభద్రరావు సమీప బంధువులపై అనుమానం రావడంతో దర్యాప్తు చేశామన్నారు. ఈ క్రమంలో మంగళవారం చొప్పెల్ల వద్ద అనుమానస్పదంగా తిరుగుచున్న కడియం మండలం రాజవోలుకు చెందిన తమ్మ వినోద్‌కుమార్, అదే గ్రామానికి చెందిన ఏలూరు పవన్‌కుమార్‌లను నిలదీయడంతో ఈ నేరం తామే చేసినట్లు అంగీకరించారు. దీంతో వారిని అరెస్టు చేసి, దొంగలించిన రూ.3 లక్షల నగదు, 48 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీన పరుచుకున్నట్లు సిఐ విద్యాసాగర్ తెలిపారు. అతి తక్కువ కాలంలో ఈ కేసును చేదించిన రావులపాలెం సిఐ విద్యాసాగర్, ఆలమూరు ఎస్‌ఐ ఎం.అశోక్, ఇన్‌ఛార్జి ఎస్‌ఐ ఎస్.రాము, సిబ్బంది ఎస్.బ్లేస్సన్, పి.గంగాధర్, బి.నెహ్రూ, బి.శ్రీనివాసు, సిహెచ్.దుర్గాప్రసాద్‌లను జిల్లా ఎస్‌పి బి.కష్ణారావు, కొత్తపేట డిఎస్‌పి వై.గోవిందరావు అభినందించారు.

ఇద్దరిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మద్యం మత్తులో ఇష్టానుసారంగా వాహనాలను నడుపుతున్న ఇద్దరు వ్యక్తులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాలు ప్రకారం.. మండలంలోని లొల్ల గ్రామంలో ఇద్దరు వ్యక్తులు మంగళవారం మద్యం తాగి వాహనాలు నడుపుతున్నారు. వీరిద్దరినీ అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఎస్.రాము తెలిపారు..

వివాహిత అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వివాహిత అదృశ్యమైన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం...మండలంలోని ర్యాలీ గ్రామానికి చెందిన పల్లేటి జమునరాణికి వివాహమైంది. ముగ్గురు పిల్లలు సంతానం, భర్త సత్యనారాయణ ఆటోడ్రైవర్‌గా పనిచేస్తూ భార్య పిల్లలను పోషించుకుంటున్నాడు. ఇటీవల కాలంలో భార్యాభర్తలకు మనస్పర్ధలు ఏర్పడడంతో గత నెల 26న ఇంటి నుంచి ఆమె ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయింది. భర్త సత్యనారాయణ మరియు కుటుంబ సభ్యులు చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు బంధువుల ఇంటి వద్ద వెతికినప్పటికీ ఆమె ఆచూకీ తెలియలేదు. దీంతో మంగళవారం స్థానిక స్టేషన్లో ఆమె భర్త సత్యనారాయణ ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఎస్ రాము తెలిపారు.

800 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని జె.తిమ్మాపురంలో మంగళవారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ అర్జున్‌రావు తెలిపారు. అలాగే నీలాద్రి రావు పేట గ్రామంలో నిర్వహించిన దాడుల్లో 9 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని మహిళను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్‌ఐ చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జరిమానాలు

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేటలో మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 17 మందిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చగా వీరిలో 13 మందికి ఒక్కొక్కరికీ రూ.10 వేలు చొప్పున న్యాయమూర్తి జరిమానా విధించారని సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. అలాగే ముగ్గురికి 7 రోజులు, ఒకనికి 2 రోజులు జైలు శిక్షను విధించినట్లు తెలిపారు.

చోరీ కేసులో నిందితుని అరెస్ట్

ప్రజాశక్తి - మామిడికుదురు

స్థానిక బండారు వారి వీధిలో బంగారు గొలుసు చోరీ కేసులో నిందితుడు కల్వ కొలను హేమంత కుమార్‌ను అరెస్టు చేశామని నగరం ఎస్‌ఐ చైతన్యకుమార్ మంగళవారం తెలిపారు బాధితురాలు అడబాల శేషకుమారి ఫిర్యాదు మేరకు గత నెల 29న కేసు నమోదు చేశామన్నారు. దగ్గర బంధువైన నిందితుడు పెనుమలూరు మండలం తాడిగడపకు చెందినవాడని, రెండవ నిందితుడి కోసం గాలింపు చేయుచున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఉపాధ్యాయునిపై కేసు నమోదు

ప్రజాశక్తి - పి.గన్నవరం

నాగులలంక ప్రాథమిక పాఠశాల్లో విద్యార్థులు పట్ల అసభ్యకర ప్రవర్తన లైంగిక దాడికి పాల్పడుతున్న ఉపాధ్యాయుడికి విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. పొన్నమండ గ్రామానికి చెందిన కీచక ఉపాధ్యాయుడు పిండి శ్రీనివాస్ విద్యార్థినులకు సెల్‌ఫోన్‌లో అసభ్యకర చిత్రాలు చూపిస్తూ అసభ్య ప్రవర్తనను స్కూల్లో పనిచేస్తున్న ఆయా గమనించి స్థానికులకు తెలిపింది. దీంతో వారు ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేశారు. పి.గన్నవరం సిఐ ఆర్.భీమరాజు పర్యవేక్షణలో అంబాజీపేట ఎస్‌ఐ కె.చిరంజీవి ఉపాధ్యాయుడిని స్టేషన్‌కు తరలించారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. కొత్తపేట డిఎస్‌పి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - రాజానగరం

మండలంలోని నరేంద్రపురంలో మంగళవారం పొలంలో దమ్ము చేస్తుండగా ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ వెలుగుల శివ(31) మృతి చెందాడు. అతనికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఘటనా స్థలాన్ని ఎస్‌ఐ మనోహర్ పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

ప్రకృతి సాగుపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న శ్రీనివాస్

ప్రకృతి సాగుపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఆచార్య ఎన్‌జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అసోసియేట్ డీన్ డాక్టర్ డి.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రాజవోలు గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ క్యాంపులో భాగంగా ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. రాజవోలు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యవసాయం విశిష్టతను విద్యార్థులకు వివరించారు. 9, 10వ తరగతి విద్యార్థులకు అగ్రికల్చరల్ గొప్పతనాన్ని, కెరీర్ ఇన్ అగ్రికల్చర్ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ఇన్‌ఛార్జి డాక్టర్ సిహెచ్.సునీత, డాక్టర్ సిహెచ్..శ్రీనివాస్, వ్యవసాయ కళాశాల అధ్యాపకులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ప్రొఫెసర్, అగ్రికల్చరల్ ఎక్సటెన్షన్ హెడ్ డాక్టర్ పిఎల్ఆర్‌జె.ప్రవీణ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ ఖర్చులను తగ్గించుకొని దిగుబడులు పెంచుకోవాలన్నారు. డ్రోన్‌లతో పురుగు మందులను పిచికారీ చేయొచ్చన్నారు. రైతులు పచ్చిరొట్ట పైర్లు వేసుకోవాన్నారు. విత్తనాలు కావాలంటే పెద్దాపురంలోని డాట్ సెంటర్ నుంచి రప్పించి ఇస్తామన్నారు. అనంతరం ఎంటమాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.అనూష మాట్లాడారు. వరి నారుమడిలో యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. వరిలో వచ్చే తెగుళ్లు, వాటి యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. అవసరం మేరకే పురుగు మందులు వాడాలన్నారు. ఎక్కువగా వాడటం వల్ల భూసారంతో పాటూ వాతావరణం దెబ్బతింటుందన్నారు. కెవికె శాస్త్రవేత్త డాక్టర్ దెబోరాబ్ మాట్లాడుతూ పౌష్టికాహార అలవాట్ల గురించి వివరించారు. ఎడిఎ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎ.భీమరాజు, హెచ్‌ఎం రమాదేవి, విద్యార్థులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

ప్రజాశక్తి- మండపేట

మండలంలోని ద్వారపూడి పిహెచ్‌సిని నేషనల్ క్వాలిటీ ఇస్యూరెన్స్ స్టాండర్డ్స్ కమిటీ ప్రతినిధులు సెల్వకుమార్, జయలక్ష్మి మంగళవారం సందర్శించారు. గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అందించే వైద్య సేవలు మెరుగ్గా ఉండాలని వారు సూచించారు. తమిళనాడు నుంచి విచ్చేసిన స్టాండర్డ్స్ కమిటీ ప్రతినిధులు మంగళవారం ఆరోగ్య కేంద్రంలోని పలు విభాగాలను తనిఖీ చేశారు. ఫార్మసీ, లేబరేటరీ, అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్ విభాగం, లేబర్ రూమ్‌లను పరిశీలించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై ఆరా తీశారు. రికార్డులు తనిఖీ చేశారు. ప్రసూతి సేవలు 24 గంటలు కొనసాగించాలని, నార్మల్ డెలివరీలు ఎక్కువగా జరిగేటట్లు ప్రోత్సహించాలని తెలిపారు. కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.జగదీప్, డాక్టర్ ఎం.అనూష, జిల్లా క్వాలిటీ కన్సల్టెంట్ సునీత, రామచంద్రపురం డివిజనల్ సూపర్‌వైజర్ జి.కమల్ శేషు, సిహెచ్‌ఒ రత్నకుమారి, సూపర్ వైజర్ టి.మోహనరావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

జోరుగా టిడిపి సభ్యత్వాల నమోదు

ప్రజాశక్తి - సామర్లకోట, గండేపల్లి

పట్టణంలో టిడిపి సభ్యత్వాలను 10 వేలు లక్ష్యమని పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్ అన్నారు. మంగళవారం 13వ వార్డులో కాళ్ళ రవీంద్ర ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ పట్టణంలో 10వేల సభ్యత్వం చేయించాలని లక్ష్యంగా పెట్టుకుని, ఇప్పటి వరకూ 6200 సభ్యత్వాలు పూర్తి చేసినట్లు తెలిపారు. సంక్రాంతి పండుగలోగా 10వేల సభ్యత్వాలు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. గండేపల్లి మండలం మల్లేపల్లిలో జరిగిన కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పోతుల మోహనరావు పాల్గొన్నారు. ఇప్పటి వరకూ మండలంలో 6600 సభ్యత్వాలు నమోదు అయ్యాయని అన్నారు. ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ, టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్ నాయకత్వంలో సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. టిడిపి సభ్యత్వం తీసుకుంటే రూ.5 లక్షల ప్రమాద బీమా వస్తుందన్నారు. నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లి సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి క్లస్టర్ ఇన్‌చార్జ్ బొల్లంరెడ్డి రామకృష్ణ,గ్రామ టిడిపి అధ్యక్షులు తెలగారెడ్డి భద్రరావు, నాయకులు తలారి బాబురావు, కలిమి శ్రీను, నరం ప్రసాద్, కలిమి నాగేశ్వరరావు, చిక్కాల బ్రహ్మం, బలిరెడ్డి కృష్ణార్జున్ పాల్గొన్నారు.

పోలింగ్‌ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

టీచర్స్ ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్‌ను విజయవంతంగా నిర్వర్తించాలని ఆర్‌డిఒ శ్రీరమణి అన్నారు. మంగళవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో టీచర్స్ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లుపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, తుది ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూట్ -1లో పెద్దాపురం, గండేపల్లి, జగ్గంపేట, ఏలేశ్వరం మండలాలు, రూట్-2లో తొండంగి, తుని, కోటనందూరు మండలాలు, రూట్ -3లో కిర్లంపూడి, ప్రత్తిపాడు, శంకవరం, రౌతులపూడి మండలాలు ఉన్నాయన్నారు. సిబ్బంది అందరూ సమన్వయంతో సజావుగా, విజయవంతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించాలన్నారు.

శ్రీ సంఘమిత్రకు ఎక్సలెన్స్ అవార్డు

ప్రజాశక్తి - నల్లజర్ల

శ్రీ సంఘమిత్ర విద్యాలయకు 2వ సారి 'స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు 2024"కు ఎంపికైందని స్కూల్ డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు తెలిపారు. విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తూ, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయడంతో ఈ అవార్డుకు పాఠశాల ఎంపికైందన్నారు. డిసెంబర్ 6న హైదరాబాదులోని హైటెక్ సిటీలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును అందుకోనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల వల్లే ఇది సాధ్యమైందన్నారు.



దాతలు సత్య ప్రసాద్, శ్రీనివాస్‌లను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

విద్యా సామగ్రి అందజేత

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని వాలు తిమ్మాపురం ప్రభుత్వ పాఠశాలకు దాతలు విద్యా సామాగ్రిని అందజేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో దాతలు, శ్రీలలితా ఇండస్ట్రీస్ అధినేతలు మట్టే సత్యప్రసాద్, మట్టే శ్రీనుబాబు పాల్గొని కంప్యూటర్, జిరాక్స్ మిషన్, కుర్చీలు, బల్లలు, మినరల్ వాటర్ మిషన్‌లను అందచేయటమే కాకుండా పాఠశాల పరిసరాలన్నీ పరిశుభ్రం చేయించారు. ఈ సందర్భంగా హెచ్ఎం పిబిఎస్.తేజ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి శ్రీలలితా ఇండస్ట్రీస్ అధినేతలు ఎన్నో సేవలు అందిస్తున్నారన్నారు. ఇప్పటికే విద్యార్థులు భోజనం చేసేందుకు అవసరమైన షెడ్డును నిర్మించారన్నారు. ఈ సందర్భంగా దాతలను సత్కరించారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ సైనం బుల్లెమ్మ, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మేరీమాత ఉత్సవానికి పాదయాత్ర

ప్రజాశక్తి - గొల్లప్రోల

పట్టణంలోని ఆర్‌సిఎం దేవాలయం సంఘస్తులు విశాఖపట్నం మేరీమాత మహోత్సవానికి చేపట్టిన 40 రోజుల దీక్ష సందర్భంగా మంగళవారం పాదయాత్రను ప్రారం భించారు. గొల్లప్రోలు నుంచి విశాఖపట్నం వరకూ పాదయాత్రగా దీక్షాపరులు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఫాదర్ జేమ్స్‌బాండ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాంతి సమాధానంతో జీవించాలనే లక్ష్యంతో దీక్షను చేపట్టిన దీక్షాపరులు విశాఖపట్నం మేరీమాత మహోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విన్సెంట్ డిపోల్ అధ్యక్షులు కె.డేవిడ్‌రాజు, సంఘస్తులు పాల్గొన్నారు.

జనసేన కోటాను దక్కించుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు



సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ మండల అధ్యక్షుడు బాబూరావు

నీటి సంఘాల ఎన్నికల్లో జనసేన కోటాను దక్కించుకోవాల్సిన అవసరం ఉందని జనసేన నాయకులు అన్నారు. మంగళవారం పి.మల్లవరంలోని డిజిబి కళ్యాణ మండపంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు అత్తిలి బాబూరావు అధ్యక్షతన మండల పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు విళ్ళ వీర మాట్లాడుతూ మండలంలో 6 నీటి సంఘాల్లో ఒక అధ్యక్ష, రెండు ఉపాధ్యక్ష పదవులను జనసేనకు కేటాయిస్తామని ఎంఎల్‌ఎ హామీ ఇచ్చారని అన్నారు. అయితే పటవల నీటి సంఘం మండలంలోనే ఉన్నందున మరో అధ్యక్ష పదవిని కేటాయించేలా డిమాండ్ చేయాలన్నారు. మూడు మండలాల అధ్యక్షులతో సంప్రదించి ఒక డిసి ఛైర్మన్ పదవి కూడా కోరాలనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. పి.మల్లవరం, నీలపల్లి, లచ్చి పాలెం అధ్యక్ష పదవుల్లో రెండు దక్కించుకోవాలని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ముమ్మిడివరం ఎఎంసి ఛైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, సర్పంచ్ పుణ్యమంతుల సూరిబాబు, ముత్యాల జయలక్ష్మి, విఆర్‌ఎస్‌సి.ప్రసాద్, పి. సూర్యప్రకాశరావు, చిక్కం రామచంద్రుడు, సత్యనారాయణ,నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నీటి సంఘాల ఎన్నిక ఏకగ్రీవానికి కృషి

ప్రజాశక్తి - పెద్దాపురం

నియోజకవర్గ పరిధిలో నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం అయ్యేందుకు కూటమి నాయకులు కలిసికట్టుగా కృషి చేయాలని ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నీటి సంఘాల ఎన్నికలపై నియోజకవర్గస్థాయి టిడిపి నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమ నాయకులందరూ ఆయా నీటి సంఘాల పరిధిలో సమన్వయంతో ఏకగ్రీవం అయ్యేందుకు కృషి చేయాలన్నారు. జనసేన, బిజెపి నాయకులతో చర్చించి నీటి సంఘాలన్నీ ఏకగ్రీవం చేయాలన్నారు. నీటి సంఘాల కమిటీల్లో కూటమి సభ్యులందరికీ ప్రాతినిధ్య ఉండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు రాజా సూరిబాబు రాజు, కుమారస్వామి, మండల అధ్యక్షులు కొత్తం వెంకట శ్రీనివాసరావు, తోటకూర శ్రీనివాస్, టిడిపి పట్టణ అధ్యక్షులు రంది సత్యనారాయణ, నూనె రామారావు పాల్గొన్నారు.

ఘనంగా యువ ఉత్సవ్

ప్రజాశక్తి - యానాం

నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో స్థానిక చిల్డ్రన్స్ ఆడిటోరియంలో యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ప్రారంభించారు. ముగింపు వేడుకల్లో పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోయెట్రీ, స్పీచ్, సైన్స్ ఎగ్జిబిషన్, కల్చరల్ గ్రూప్ డాన్స్, మొబైల్ ఫోటోగ్రఫీ, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు మల్లాడి కృష్ణారావు చేతుల మీదుగా బహుమతు లు ప్రధానం చేశారు. ఈ కార్య క్రమంలో ఇన్‌ఛార్జ్ పరిపాల నాధికారి భాస్కర్ రెడ్డి, ఐటిఐ ప్రిన్సిపల్ కృష్ణసుధాకర్, జిల్లా యువజన అధికారి గోపి పాల్గొన్నారు.

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం చొల్లంగి వద్ద ఒక లారీలో ఉన్న 30 టన్నుల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు కోరంగి ఎస్‌ఐ పి.సత్యనారాయణ తెలిపారు. చొల్లంగి గోడౌన్స్ సమీపంలో 216 జాతీయ రహదారిపై ఉన్న లారీని సివిల్ సప్లై అధికారులు తనిఖీలు నిర్వహించగా లారీలో 30 టన్నుల పిడిఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. లారీ డ్రైవర్ ఎర్నేని కరుణాకర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నుంచి చొల్లంగి గోడౌన్స్‌కు ఈ లారీ వచ్చినట్లు గుర్తించారు.

విద్యార్థులకు గాయాలు

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట శివారు కాకినాడ వెళ్లే రోడ్‌లో మంగళవారం ఎదురెదురుగా బైకులు ఢీకొని ముగ్గురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. రామవరం గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు కాకినాడ పిఆర్ కళాశాలకు బైకుపై వెళ్తుండగా అదే మార్గంలో కాత్రవులపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి బైక్‌పై బెండకాయల బస్తా లోడుతో వస్తుండగా ఎదురెదురుగా ఢీకొట్టుకున్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు విద్యార్థులకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్స్‌లో జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి - సామర్లకోట

సైబర్ నేరాలు, జెండర్ వివక్షపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం స్థానిక ప్రగతి కళాశాల, జిల్లా మహిళా సాధికార సంస్థ ఆధ్వర్యంలో టిటిడిసి శిక్షణా కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో సైబర్ నేరాలపైనా, బాలికలకు జెండర్ వివక్ష, మహిళా రక్షణ చట్టాలపై సిసిఎస్ సిఐ అంకబాబు వివరించారు. ఈ కార్య క్రమంలో ట్రాఫిక్ ఎస్‌ఐ అడపా గరగారావు, హెచ్‌సి రాజు, జెడిఎం కిరణ్, ప్రగతి కళాశాల ఎఒ సత్యనా రాయణ, శిక్షణా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - కాజులూరు

వాహనదారులు నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఎస్‌ఐ మోహన్‌కుమార్ తెలిపారు. మంగళవారం గొల్లపాలెంలో ఎంఎల్‌సి ఎన్నికలను పురస్కరించుకుని వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌ను తప్పక ధరించాలన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కేసులు నమోదు చేశామన్నారు.

పార్టీని బలోపేతం చేస్తాం: ముదునూరి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

వైసిపి సమన్వయకర్తగా నియమితులైన ముద్రగడ గిరిబాబు నాయకత్వంలో పార్టీని బలోపేతం చేస్తామని వైసిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. మంగళవారం ఆయన పలు గ్రామాల్లో పర్యటించిన ఆయన ముద్రగడ పద్మనాభం సూచనలతో నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలతోపాటు, కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టేందుకు నాయకులు, కార్యకర్తలు కష్టపడాలని అన్నారు.